నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
మంగళవారం | ఏప్రిల్ 23, 2024 | www.navatelangana.com

యువనేత అభిమన్యు రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ - బాలానగర్



జడ్చర్ల బీఆర్ఎస్ పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి జన్మదినన్ని పురస్కరించుకుని సోమవారం బాలానగర్ మండల్ పెద్దయ్యపల్లి చౌరస్తా లో మాజీ మంత్రి వర్యులు డాసి.లక్ష్మారెడ్డి సమక్షంలో జడ్చర్ల బీఆర్ఎస్ పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి అడ్వాన్స్ గా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ, ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, యువసేన నాయకులు, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు

బాలానగర్ మండల నూతన అంబేద్కర్ సంఘం కార్యవర్గం ఎన్నిక



బాలానగర్ : మండలం నూతన అంబెడ్కర్ సంఘం కమిటీని సోమవారం ఎన్నుకోవడం హిల్ పార్క్ హెూటల్ వద్ద ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినట్లు ప్రకటించారు. అధ్యక్షులు గా పెద్దాయపల్లి లక్ష్మయ్య,మాజీ ఎంపీటీసీసీనియర్ ఉపాధ్యక్షులు వస్పూలా శేఖర్, మాజీ సర్పంచ్ప్రధాన కార్యదర్శి అరేళ్ళ యాదయ్య,కోశాధికారి వంగూరి రాంచంద్రయ్య,ఉపాధ్యక్షులు కుర్వ శ్రీను, జమీర్ పాషా , కళ్లెం మల్లేష్ .ఆర్ కుమార్ . నేరళ్లపల్లి యాదయ్య,కార్యదర్శులు కే విష్ణు వర్ధన్ .కే యాదయ్య .జగన్,వి యాదయ్యప్రచార కార్యదర్శులుగా ప్రేమ్ కుమార్. వి నర్సిములు .ఆర్ కృష్ణ, సలహాదారులు జి యాదయ్య,గౌరవ అధ్యక్షులుగా చంద్రయ్య ఏం వెంకటయ్య,మహిళా అధ్యక్షులుగా యాదమ్మ, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం ఎన్నుకోబడ్డ నూతన అధ్యక్షుడు లక్ష్మయ్య మాట్లాడుతూ ఈ అవకాశం నాకు కల్పించినందుకు అంబేద్కర్ సంఘం తరపున అందరికీ ధన్యవాదములు అని తెలిపారు.

లెనిన్‌కు ఘన నివాళి

నవతెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

దీవిటి పల్లి డబుల్ బెడ్రూంలో లెనిన్ 154వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి , జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్, రాజ్ కుమార్ లు మాట్లాడుతూ ప్రపంచంలో మొదటిసారిగా కార్మిక వర్గ రాజ్యాన్ని 1917లో రష్యాలో స్థాపించి కార్మిక కర్షక ఐక్యతతో సుదీర్ఘంగా రష్యాలో ప్రజారాజ్యం స్థాపించి అమెరికా సామ్రాజ్యానికి ఎదురు నిలిచి ప్రపంచంలో శాంతి స్థాపనకు విశేష కృషి చేశారని తెలిపారు. జార్ చక్రవర్తుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యపరిచి విప్లవం ద్వారానే కార్మిక వర్గ రాజ్యాన్ని నెలకొల్పాడని సమ సమాజాన్ని స్థాపించడంలో ఆ రాజ్యాన్ని ముందుకు నడపడంలో విశేష కృషి చేశారని తెలిపారు. పెట్టుబడి దారి వ్యవస్థకు సవాల్ చేస్తు సోషలిజమే ప్రత్యామ్నాయమని నిరూపించిన మనిషి త్యాగధనుడని కొనియాడారు. నేడు భారతదేశంలో నిరంకుశత్వం స్వేచ్ఛ ప్రజాస్వామ్యం లేని దేశంగా బిజెపి మార్చిందన్నారు.దానికివ్యతిరేకంగాఎంపీ ఎన్నికల్లో బిజెపిని గద్దదింపాలన్నారు. కార్యక్రమంలో సయ్యద్ జహంగీర్ ,,ఫాతిమా బాబా, ఇంతియాజ్ ,హుస్సేన్, వెంకటేష్, సాదిక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

వంశీకి మద్దతుగా గొల్ల కురుమల నామినేషన్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గొల్ల కురుమల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి గారికి మద్దతుగా నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కు గొల్ల కాపరుల సహకార సంఘం చైర్మన్ శాంతయ్య యాదవ్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టి ఎంపి అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి తరపున నామినేషన్ దాఖలు చేసిన పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్,మక్తల్ నుండి రవికుమార్ యాదవ్, దేవరకద్ర నుండి తిరుపతయ్య యాదవ్, జడ్చర్ల నుంచి అశోక్ యాదవ్, మహబూబ్ నగర్ నుండి మాజీ జెడ్పిటిసి నర్సింహులు యాదవ్, వెంకటాద్రి, కురువ నరేష్ ఈ సందర్భంగా శాంతయ్య గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా వంశీచందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించే ఉద్దేశంతో నామినేషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా కురుమ యాదవులకు తోడుగా ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో కర్ణాటక రాష్ట్రంలో కురుమకు ముఖ్యమంత్రి పదవి ఇచ్చిందని గుర్తు చేశారు.యాదవులకు పాడి పెంపకం లో 80 శాతం సబ్సిడీ వచ్చేటట్లు ముఖ్యమంత్రి గారి దగ్గర స్పష్టమైన హామీ తీసుకున్నట్టు తెలియజేశారు మహబూబ్ నగర్ ప్రజలు ఏ విధంగా అయితే అసెంబ్లీ ఎన్నికల్లో మంచి విజయాన్ని ఇచ్చారో పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ప్రజా పాలన కు బ్రహ్మరథం పడతారని,చల్లా వంశీచంద్ రెడ్డి గారి విజయం తధ్యమని తెలియజేశారు.

వేతన జీవుల వెతలు తీర్చండి

- తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పబ్లిక్ హెల్త్ సెక్టార్ పనిచేస్తున్న సంఘటిత, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ వేతన జీవుల వెతలు తీర్చండని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి కోరారు.138వ మేడే వార్షికోత్సవాల విజయవంతం ఆకాంక్షిస్తూ సోమవారం మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో మే డే వాల్ పోస్టర్స్ కరపత్రాలు ఇతర ప్రచార సామగ్రిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 138వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం కోసం కార్మిక వర్గం సిద్ధం అవుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కి ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే విజ్ఞాపన పత్రాలు సమర్పించడం జరిగిందని తెలిపారు. మేడే ఉత్సవాల సందర్భంగా జెండా దిమ్మలను, అమరుల స్ఫూర్తి చిహ్నాలను రంగులతో అద్ది, తోరణాలు జెండాలతో అలంకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఏం.మధుసూదన్ రెడ్డి,కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పి. సురేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఆంజనేయులు, ఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నేతలు కోటేశ్వర్ రెడ్డి,రాఘవేందర్, బ్రాంచ్ నాయకులు కార్మికులు అంజి,భీమయ్య, యాదయ్య,మన్యం,గొండెలి యాదయ్య, సరోజ,సునిత,చెంచు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తక్షణమే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుపల్లి కృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డి ఆర్ వో రవికుమార్ కు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచ్ల పదవి కాలం ముగిసి మూడు నెలలు ముగిసిన నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలో ఎన్నికలపై దృష్టి పెట్టకపోవడం వల్ల తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక గ్రామీణ ప్రజలు అవస్థలు పడుతున్నారని, స్పెషల్ ఆఫీసర్లు ఎల్లవేళలా గ్రామ ప్రజలకు అందుబాటులో లేకపోవడం వల్ల గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజా సమస్యల పేర్కొపోయాయని , తక్షణమే గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించి, అభివృద్ధినిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలఅభివృద్ధికి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సేన నాయకులు గొడుగు నరసింహులు, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

కందనూలులో దళితుల ఓట్లు ఎటువైపు

- బరిలో ముగ్గురు మాదిగలు
- ఒకరు మాల సామాజిక వర్గానికి చెందినవారు
- దళితుల మొత్తం ఓట్లు నాలుగు లక్షల 30 వేలు
- అభ్యర్థుల దష్టంతా మాజీలపైనే
- గెలుపోటములపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో రోజురోజుకు రాజకీయాలు మారిపోతున్నాయి .ఏ నాయకుడు ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారో అంతుచిక్కని పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా ఈ నియోజకవర్గంలో మాదిగల ఓట్లు మూడు లక్షల 50 వేలు ఉండగా మాల సామాజిక వర్గానికి చెందిన వారి ఓట్లు సుమారు 80 వేల దాకా ఉంటాయి. మాల సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపీ మల్లు రవి, నాగర్ కర్నూల్ నుంచి ఎంపీగా బరిలో ఉన్నారు. ఇతని భార్య మాదిగ సామాజిక వర్గానికి చెందిన కోనేరు రంగారావు కూతురు కావడం విశేషం. అత్యధికంగా ఉన్న మాదిగల ఓట్లను చీల్చే ప్రయత్నం ప్రధాన రాజకీయ పార్టీలు ఎత్తులు వేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి బరిలో ఉన్న మల్లు రవిని ఓడగొట్టడానికి బీఆర్ఎస్ నుంచి మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఐపీఎస్ అధికారి పావులు కదుపుతున్నారు .ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ నుంచి తలపడుతుంటే బీజేపీ నుంచి అదే సామాజిక వర్గానికి చెందిన పోతుగంటి భరత్ కుమార్ పోటీ పడుతున్నారు. బీఎస్పీ నుంచి సైతం మాదిగ సామాజిక వర్గం నుంచి మాజీ ఎంపీ మంద జగన్నాథం బరిలో ఉండబోతున్నారనే ప్రచారం జరుగుతుంది. మల్లు రవిని ఓడించడానికి బీజేపీ నుంచి పోటీపడుతున్న పోతుగంటి భరత్ ప్రసాద్ మాదిగల ఓట్లు చీలిపోకుండా విశ్వప్రయత్నం చేస్తున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణ మాదిగను రంగంలోకి దించారు. తెలంగాణ ఉద్యమకారుడు సామాజికవేత్త ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ సమయంలో కీలకంగా పనిచేసిన సతీష్ మాదిగ కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం విశేషం.

ఎస్సీ రిజర్వుడు అయిన నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం సార్వత్రిక ఎన్నికలలో చర్చనీయాంశంగా మారింది. దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఎవరైనా మాల మాదిగల ఓట్లను చీల్చడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. మాలలు తక్కువగా ఉండడం మాదిగలు ఎక్కువగా ఉండడం చేత మాదిగల ఓట్లు ఒక్కరికే పడకుండా చీల్చే ప్రయత్నం చేస్తున్నారు. నిన్నటి వరకు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేసన మంద జగన్నాథం ఎంపీగా తనకు అవకాశం రాలేదనే అక్కసు తో బీఎస్పీ లో చేరి ఎంపీగా బరిలో నిలువబోతున్నారు. అదే జరిగితే ప్రధాన రాజకీయ పార్టీలకు గండి పడే అవకాశాలున్నాయి. పార్టీలకు నష్టం జరగకుండా రాజకీయ పార్టీలు ఎత్తులకు పైఎత్తులు వేస్తూ ఎన్నికల రానరంగంలో ఓ ప్రత్యేకతను చాటుకుంటున్నాను.

మాదిగల ఆత్మగౌరవ సమ్మేళనం పేరుతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాదిగలను ఐక్యం చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న మాదిగ సామాజిక వర్గానికి చెందినవారు ఎవరు ఎటు వైపు మొగ్గు చూపుతారో అనే విషయం ఆసక్తిగా మారింది. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం బీసీలు ఇతర సామాజిక వర్గానికి చెందిన వారు సమభాగాలుగా విడిపోయిన మాదిగల ఓట్లే గెలుపోటములకు కీలకం కానున్నాయి.

హామీలను ఏ కరువు పెడుతున్న పార్టీలు

రాష్ట్రంలో అధికారంలో ఉండడమే గాక ఆరు గ్యారెంటీల పేరుతో ఇచ్చిన హామీలను అమలు పరచడమే గాక కాంగ్రెస్ అధిష్టానం సైతం మరో ఐదు హామీల పేరుతో ప్రజల ముందుకు వస్తా ఉంది. గత పదేళ్లలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయని కేంద్ర ప్రభుత్వంపై ప్రజలు కోపంగా ఉన్నారు. ఇక బీఆర్ఎస్ విషయం లోనూ అదే ధోరణి కొనసాగిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మతతత్వ బీజేపీని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన బీఆర్ఎస్‌ను ఈ నియోజక ప్రజలు తప్పకుండా ఓడిస్తారనే దీమాతో ఉన్నారు.

పట్టణాల్లో ఓటింగ్ శాతం పెంచాలి

- భూత్పూర్ మున్సిపల్ కమీషనర్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పట్టణాలలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచాలని పురేందర్ రెడ్డి కోరారు. సోమవారం కళాజాత బృందం చే విస్తృత చైతన్య గీతాలాపన కార్యక్రమానీ భూత్పూర్ మున్సిపల్, మెప్మా సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచే లక్ష్యంతో రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు, జిల్లా కలెక్టర్ కు ఆదేశాల మేరకు జిల్లాలో మూడు మున్సిపాలిటీల్లో పలు చైతన్య కార్యక్రమాలు నిర్వహించడానికి జిల్లా స్థాయి స్వీప్ ప్రణాళిక నిర్ధారించబడింది. అందులో భాగంగా భూత్పూర్ మున్సిపాలిటీలో కళాజాత బృందం వారిచే చక్కటి సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించబడింది. మున్సిపల్ కమీషనర్ బి.పురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్, పారిశుధ్య సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కమీషనర్ గారు మాట్లాడుతూ 18 సం. దాటిన ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి, ఓటింగ్ శాతాన్ని పెంచడానికి కృషి చేయాలని అన్నారు. ఓటరు చైతన్యం కొరకు రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు చేపడు తొందన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో వీల్ ఛైర్, ర్యాంప్, నీటి వసతి, టెంట్, నీరు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ కళాజాత బృందం వారు గీతాలాపనతో పలువురిని ఆకట్టుకున్నారు. "ఓటేద్దాం అన్న ఓటేద్దాము, భావి తరాలకు బాట వేద్దాం" అనే పాటతో ఓటింగ్ ప్రాధాన్యతను పాటల రూపంలో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృంద సభ్యులు, మెప్మా జిల్లా కో-ఆర్డినేటర్ శివ, మున్సిపల్ సిబ్బంది, స్వీప్ నోడల్ అధికారి సిబ్బంది వెంకటేశం, మాసూం బాబా, సాధిక్ మరియు పలువురు ఓటర్లు పాల్గొన్నారు.

బీజేపీని ఓడిద్దాం.. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

- ఆల్ ట్రేడ్ యూనియన్ల పిలుపు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించి రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం ఆల్ ట్రేడ్ యూనియన్ల సమావేశం సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, ఐఎన్టియూసీ జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామ్మోహన్, ఐఎఫ్టియు రాష్ట్ర సహకార దర్శి వెంకటేష్ మాట్లాడుతూ బిజెపి బిజెపి మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని ప్రజలకు రైతులకు కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. ధరలు విపరీతంగా పెరిగాయని దేశ సంపద కొందరికే పరిమితమైందని దేశాన్ని అప్పుల ఊబిలో బిజెపి నెట్టిందని ఆయన విమర్శించారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చినాక స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం లేదని, భయభ్రాంతులతో బతికే పరిస్థితి ఏర్పడిందని .అందుకే బిజెపిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. పదేళ్ల మోడీ కాలంలో మేధావులకు ,కవులు కళాకారులకు స్వేచ్ఛ ప్రజాస్వామ్యం లేదని, కార్మికుల పోరాడే శక్తిని హరించారని.ప్రజా ఉద్యమాలు కార్మిక ఉద్యమాలపై ఉక్కు పాదం మోపారని, కార్పొరేట్ మతోన్మాద విధానాలతో దేశాన్ని భ్రష్టు పట్టించారని. కార్మికులపై పని భారం పెంచి ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచిందని కార్మిక చట్టాలను మార్చిందని ,కార్మిక తిరోగమన విధానాలను చేపట్టిందన్నారు అందుకే జిల్లాలో డీ .కే అరుణను ఓడించి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. మోడీ అవలంబించిన ప్రజా వ్యతిరేక ,కార్మిక వ్యతిరేక విధానాలతో పాటు, కార్పోంటు విధానాల వల్ల దేశ సంపదను దోచుకున్నారని, మైనార్టీలకు రక్షణ లేదన్నారు.ఎస్సీ ,ఎస్టీ ల పైన దాడులు దౌర్జన్యాలు నిత్య కృత్యంగా మారాయని .ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రజలు భయభ్రాంతులతో కాలం వెళ్లబుచ్చుతున్నారని అందుకే బిజెపి అభ్యర్థి డీకే అరుణ ను చిత్తుగా ఓడించాలన్నారు. దాని పరివార శక్తులను ఓడించాలని ఆయన పిలుపు నిచ్చారు.ఇందులో సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు గణేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీలను ఎత్తివేయాలి



మహబూబ్ నగర్ : ధరిత్రి దినం సందర్భంగా తెలంగాణ చౌరస్తాలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లా డుతూ గత పది సంవత్సరాల కాలం నుండి కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలు కార్పొరేట్లకు కోమ్ము కాస్తూ ఫార్మ కంపెనీలను, మైనింగ్ లను, లిక్కర్, ఇథనాల్ ఉత్పత్తులను ప్రోత్సహిస్తున్నది. ముఖ్యంగా బిజెపి ప్రభుత్వం ప్రకృతి నీ నాశనం చేసే ఇథనాల్ కంపెనీలను తెలంగాణ ప్రాంతంలో 20 పెట్టాలని సన్నద్ధం చేస్తుంది. నారాయణపేట జిల్లా చిత్తనూరులో పెట్టిన ఇథనాల్ కంపెనీ వలన అక్కడ పంటలు నాశనం అవుతున్నాయి. నీ, గాలి కాలుష్యంగా మారి ప్రజల ఆరోగ్యం పై ప్రభావాన్ని చూపెడుతున్న ఈ కంపెనీ ఎత్తివేయాలని వ్యతిరేకించిన ప్రజలపై పోలీసులు అత్యంత దారుణంగా హింసకు గురిచేసి వారిని థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలకు పాల్పడటమే కాకుండా ప్రజాసంఘాల నాయకులపై, ప్రజలపై అక్రమ కేసులు బనాయించి రౌడీషీటర్లు కూడా ఓపెన్ చేయడం జరిగింది. మనుషులకు, జీవులకు మనగడే ప్రమాదకరంగా మారిన ఇథనాల్ కంపెనీలను ఎత్తివేయాలని ప్రజలపై పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తివేయాలన్నారు. భూమిని నాశనం చేసే ప్రమాదకర కంపెనీలను మూసివేయాలని డిమాండ్ చేస్తూ సేవ్ ఎర్త్ డే సందర్భంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఖలీల్, పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవాచారి,పాలమూరు అధ్యయన వేదిక నాయకులు తిమ్మప్ప , కేసీ వెంకటేష్,వెంకటయ్య కుల అసమాన నిర్మూలన పోరాట సంఘం నాయకులు గోవిందు , చైతన్య మహిళా సంఘం నాయకులు శ్రీదేవి రాజేశ్వరి, ఎం ఆర్ జేఏసీ కన్వీనర్ అనీఫ్ అహ్మద్, టిఎఫ్టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, స్కూల్ స్వీపర్ల ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి గట్టన్న తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడుదాం

- ఈనెల 27న జిల్లా కేంద్రంలో బహిరంగ సభ
- పలువురు ప్రజా సంఘాల నాయకుల వెల్లడి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

దేశంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పలువురు ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని టిఎఫ్టీయు కార్యాలయంలో సోమవారం సంఘాల నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజ్యాంగాన్ని రక్షించుకుందాం దేశాన్ని కాపాడుకుందాం అనే లక్ష్యంతో రాజ్యాంగ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27 సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక ఎంబీసీ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ నిర్వహించుటకు నిర్ణయించామని అన్నారు. ఈ సభలో ప్రొఫెసర్ యోగేంద్ర యాదవ్, ప్రొఫెసర్ కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్ , ఆమెర్ అలీ ఖాన్, ప్రొఫెసర్ చింతకింది కాసిం, మౌలానా సాబెర్, మౌలానా మొహమ్మద్ అహ్మద్ నక్షబంది , రెవ డా,, ఐపి ఆశీర్వాదం, బిషప్ విల్సన్, దాసు రామ్ నాయక్, కాచం సత్యనారాయణ గుప్తా తదితరులు పాల్గొంటారని తెలిపారు. బిజెపి ఎంపీ స్థాయి నాయకులు అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రకటనలు చేస్తున్నారుని, బిజెపి అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పరిపాలన కొనసాగించిందని ఆరోపించారు. దేశ సంపదను సహజ వనరులను మల్టీనేషన్ కంపెనీలకు అప్పజెప్పడం, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరం చేయడం, అన్ని వస్తువులపై జిఎస్టి వస్తువులు చేసి ధరల పెరుగుదలకు కారణం కావడం, వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం వల్ల నిత్యవసర ధరలు పెంచడం లాంటి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించినట్లు విమర్శించారు. ప్రజల నిరసన తమ వైపు మల్లకూడదని ప్రజల వద్ద వైశ్యామ్యాలను సృష్టిస్తుందని అన్నారు. మొత్తం రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్రకు బిజెపి పూనుకున్నదని, వీటికి వ్యతిరేకంగానే రాజ్యాంగాన్ని రక్షించుకుందాం దేశాన్ని కాపాడుకుందాం పేరిట 27న మహబూబ్నగర్ పట్టణంలోని ఎంబీసీ చర్చ్ గ్రౌండ్లో వేలాదిమంది ప్రజలతో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో రాజ్యాంగ రక్షణ సమితి కన్వీనర్ వన్నాడ అంజన్న, కో కన్వీనర్లు ఎస్ఎం ఖలీల్ , విస్లావత్ రవి నాయక్, కాశపోగు ప్రసాద్ , జాకీర్ హుస్సేన్, నిజాముద్దీన్, టిఎఫ్టియూ అధ్యక్షులు విజయ్ కుమార్ ,గిరిజన నాయకులు ఛత్రపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నగదు పట్టివేత

నవతెలంగాణ- బాలానగర్



బాలానగర్ మండలం పరిధిలోని పోలీస్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారిపై ఎన్నికల ఆదేశాల అనుసారం బాలానగర్ పోలీసులు చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండకు చెందిన బాలకృష్ణయ్య 1,3000 తీసుకు వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఇలాంటి ఆధారాలు చూడకపోవడంతో నగదును ఎస్సై త్రిపాఠి తెలిపారు.

మీ ఆశీస్సులు తోడైతే పాలమూరు భవిష్యత్తు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మీ ఆశీస్సులు తోడైతే పాలమూరు భవిష్యత్తు కు ఢోకా లేదని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివిటిపల్లి డబుల్ బెడ్ రూం పూజారులు (అయ్యంగార్లు , అమ్మగార్లు)అధిక సంఖ్యలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ క్షేమంగా ఉండాలని ఆకాంక్షించే మీరు మాకు తోడుగా ఈ రోజు కాంగ్రెస్ పార్టీ లో చేరడం మాకు సంతోషం తో పాటగా కాంగ్రెస్ పార్టీ కి మరింత బలాన్ని , శక్తిని అందిస్తుంది అని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తు లో మీ సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టి కి తీసుకొని వెళ్తాము అని, ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేరికలు కమిటీ చైర్మన్ సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, ఎపి మిథున్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లు నర్సింహ్మారెడ్డి, ఆజ్మత్ అలి, జేసిఆర్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు తక్షణమే న్యాయం జరగాలి

- ఎస్పీ హర్షవర్ధన్

నవ తెలంగాణ మహబూబ్ నగర్




పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుదారులకు తక్షణమే న్యాయం జరగాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ పోలీస్ అధికారులు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యలములో ప్రజా ఫిర్యాదులలో భాగంగా, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పిర్యాదుదారులు హాజరై సమస్యలను ఎస్పీకి తెలియజేసి అర్జిలను సమర్పించారు, వారి సమస్యలను తెలుసుకొని సంబ ంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యదు దారులకు సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు. సామాన్య ప్రజలకు పోలీసు అండగా ఉండాలని వారితో స్నేహబావంగా మేసులు కోవాలని తెలిపారు.

బీఆర్ఎస్ విజయం మనదే

-బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు పాండు

నవ తెలంగాణ- మిడ్జిల్

గ్రామస్థాయిలో ప్రజలు కార్యకర్తలు టిఆర్ఎస్ కు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని కార్యకర్తలు అందరూ ఐకమత్యంతో పని చేస్తే పాలమూరు పార్లమెంటు రెండోసారి విజయం సాధిస్తామని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా. నాయకులు బాల్ రెడ్డి మండల అధ్యక్షులు పాండు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బాల్ రెడ్డి స్వగ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మంగళవారం సాయంత్రం 4:00 గంటలకు మిడ్జిల్ మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ లో మిడ్జిల్ మరియు ఉర్కొండ మండలాల ముఖ్య కార్యకర్తల సన్నాహ సమావేశం విజయవంతం చేయడానికి ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలమూరు ఎంపీ అభ్యర్థి మన్నెం శ్రీనివాస్ రెడ్డి జడ్చర్ల మాజీ మత్రి లక్ష్మారెడ్డి హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బరిగెల సుదర్శన్ , సినియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాస్ గుప్త, జైపాల్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,నిరంజన్,నర్సింహారెడ్డి,నారాయణ రెడ్డి,శ్రీను, భీమ్ రాజ్,బంగారు,నవీన్ చారి,భాస్కర్, మతిన్,లక్ష్మణ్ నాయక్,తిరుపతి నాయక్,నర్సింహా, శేఖర్ గౌడ్,రేణయ్య,నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి 2
మంగళవారం | ఏప్రిల్ 23, 2024 | www.navatelangana.com

రైస్ మిల్ ప్రారంభం చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు



వీపనగండ్ల : మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో భాగ్యలక్ష్మి ట్రేడర్స్ రైస్ మిల్లును సోమవారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యటక శాఖ, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం నారా యణరెడ్డి, భాగ్యలక్ష్మి ట్రేడర్స్ రైస్ మిల్ నిర్వాహకులు పెద్ద వెంకటేష్, హుస్సేన్, నజీర్, భాస్కర్ నాయక్, కల్వరాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

29న సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశం



వనపర్తి : వనపర్తి జిల్లా సీపీఐ(ఎం) విస్తృతస్థాయి సమావేశం ఈ నెల 29న సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డీ జబ్బార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జాన్ వెస్లీ హాజర వుతారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం) వైఖరి, పార్లమెంటు ఎన్నికలలో-మతోన్మాద బీజేపీని ఓడిద్దాం, ఎన్నికల సభను విజయవంతం చేద్దాం అనే అంశంపై వివరిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా పరిధిలోని 14 మండలాలకు సంబంధించిన సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు అందరూ హాజరు కావాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల్లో ..
కనీస సౌకర్యాలు కల్పించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి : మే 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కనీస సౌకర్యాలు సిద్ధం చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం పెద్ద మందడి మండల పరిధిలోని జగత్ పల్లి, మణిగిల్ల గ్రామాల పరిధిలో ఉన్న 81, 82, 79, 80 నెంబర్ పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల జాబితాలను పరిశీలించారు. బీఎల్వో వద్ద ఉన్న ఓటర్ జాబితాను పరిశీలించారు. డూప్లికేట్ ఓట్ల తొలగింపు, 85 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన వారు, దివ్యాంగుల పేర్లు గుర్తించి మార్కింగ్ చేసిన వివరాలను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లలో కనీస మౌలిక సదుపాయాలు(లైట్లు, ఫాన్లు, తాగు నీరు, మరుగుదొడ్లు) ఉండాలని ఆదేశించారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించే దిశగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. మణిగిల్ల గ్రామ శివారులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కేంద్రం ఇన్‌చార్జికి సూచించారు. రైతులకు ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించాలని సూచించారు. కొనుగోలు అనంతరం 24 గంటల్లో ట్యాబు ఎంట్రీ చేసి సకాలంలో రైతులకు నగదు అందేలా చూడాలన్నారు. ఏవైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలని అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన..

పెద్ద మందడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సకు వచ్చిన రోగులను, ఆసుపత్రి పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారు.. ఇన్ పేషంట్స్ వారి గురించి వాకబు చేశారు. తదుపరి ఫార్మసీ స్టోర్‌ను పరిశీలించారు. అత్యవసర మందుల నిల్వలు సరిగా మెంటైన్ చేయాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు ల్యాబ్‌లో పరీక్షలు చేసిన అనంతరం రిపోర్టులు సకాలంలో అందజేయాలన్నారు. వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించాలని సూచించారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వోఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. కలెక్టర్ వెంబడి తహసీల్దార్, వెంకటేశ్వర్లు, వైద్యాధికారి సాయి ప్రసాద్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

సోషలిస్టు విప్లవ ధీరుడు లెనిన్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డీ జబ్బార్



వనపర్తి : ప్రథమ సోషలిస్టు విప్లవ ధీరుడు వీ ఐ లెనిన్ అని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డీ జబ్బార్ అన్నారు. సోమవారం లెనిన్ 154వ జయంతి వేడుకలను స్థానిక పార్టీ కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలి, పేదరికం , మతం, జాతి , వర్గ అసమానతలు లేని దోపిడీ రహిత సోషలిస్టు విప్లవాన్ని రష్యాలో లెనిన్ సాధించాడని చెప్పారు. తన రాజకీయ గురువు ప్లెహనోవ్ తప్పుడు విధానాలపైన రాజీలేని సిద్ధాంత పోరాటం చేసినగొప్పవ్యక్తి లేనిది అని గుర్తు చేశారు. విప్లవ ఉద్యమంలో లెనిన్ మహా ఉపాధ్యాయుడని అన్నారు. 1871 పారిస్ విప్లవ గుణపాఠాల నుంచి మార్క్సిజాన్ని అభివృద్ధి చేశాడన్నారు. పెట్టుబడిదారీ విధాన అత్యున్నత దశ సామ్రాజ్యవాదం అని సిద్ధాంతీకరించిన మహోన్నతుడన్నారు. "అపజయం విజయానికి తల్లి వంటిది " అని ప్రకటించాడన్నారు. ఏ నినాదం వెనుక ఏ వర్గ ప్రయోజనాలు దాగి వున్నాయో తెలియనంత కాలం ప్రజలు మోసగింప బడుతూనే ఉంటారని ప్రకటించాడన్నారు. సిద్ధాంతం లేని ఆచరణ చుక్కాని లేని నావ వంటిది అని, ఆచరణ లేని సిద్ధాంతం వట్టి పోయినది- పనికి మాలినది లెనిన్ స్పష్టం చేశారన్నారు. ప్రపంచ వ్యాపితంగా విప్లవాలకు, జాతీయ విప్లవాలకు, ఆయా దేశ రాజకీయ వ్యవస్థల మార్పునకు కారణం అయిన మహనీయుడు లేనినని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమా, సాయిలీలా, ఖలీల్, రాణి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల తనిఖీ

వీపనగండ్ల : మండలంలోని గోపాల్దిన్నె, గోవర్ధనగిరి గ్రామాలలో అంగ న్వాడీ కేంద్రా లను ఐసీడీఎస్ సీడీపీఓ లక్ష్మి సోమవారం తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో రికార్డులను తనిఖీ చేసి చిన్నా రుల హాజరు శాతాన్ని పరిశీలించారు. పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా ఆరా తీశారు. చిన్నారులకు ఆట,పాటల ద్వారా విద్యను బోధించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఐసీడీఎస్ సూ పర్వైజర్‌లక్ష్మి నారాయణమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

నేడు బీడీ కార్మిక సంఘాలతో చర్చలు

- జిల్లా ప్రధాన కార్యదర్శి పీ. అరుణ్ కుమార్

ఆత్మకూరు : బీడీ కార్మిక సంఘాలతో మంగళవారం యాజమాన్యాలతో హైదరాబాదులో కూలి రేట్లు పెంపు పై చర్చలు ప్రారంభిస్తున్నట్లు తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి పీ. అరుణ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్చి 13న వేలాది మందితో చిన్నచింతకుంట మండలంలో ర్యాలీ ,సభ నిర్వహించి 1000 బీడీలకు రూ.350 రూపాయలు చెల్లించాలని డిమాండ్ నోటీసు ఇచ్చామనిపేర్కొన్నారు .స్పందించిన యాజమాన్యాలు మంగళవారం హైదరాబాదులోని స్పెషల్ వస్తాద్ స్టేట్ కార్యాలయంలో చర్చలు జరుపనున్నారని యూనియన్ తరఫున కే సూర్యం, జిల్లా బాధితులు దేవదానం, కొండన్న, సామేలు తదితరులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

ఫోన్ రికవరీ..



ఆత్మకూర్ : మండలంలోని మోట్లంపల్లి గ్రామానికి చెందిన గుడిసె నాగన్న తండ్రి కర్రెన్న మార్చ్ 27వ తేదీన గుంటిపల్లి గ్రామం నుంచి ఆత్మకూరుకు బైక్‌పై వెళుతుండగా తన మొబైల్ ఫోన్ పడిపోయింది. వెంటనే ఆత్మకూరు పోలీసుల సహాయంతో సీఈఐఆర్ తన పోర్టల్ లో అప్లై చేయుగా ఎస్ఐ నరేందర్ ఆధ్వర్యంలోని ఆత్మకూరు పోలీసులు బాధితుని ఫోన్‌ని ఆత్మకూర్‌లో ట్రేస్ చేసి రికవరీ చేశారు. సోమవారం ఆత్మకూరు ఎస్ఐ బాధితునికి మొబైల్ ఫోన్ అందజేశారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ. జయలక్ష్మి



నవతెలంగాణ వనపర్తి : గత పదివేలుగా దేశాన్ని పాలిస్తున్న కార్మిక వ్యతిరేక, మతోన్మాద బీజేపీని కార్మిక లోకమంతా ఏకమై పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పీ. జయలక్ష్మి పిలుపనిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని యాదవ భవనంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏం. రాజు అధ్యక్షత న "పార్లమెంటు ఎన్నికలు కార్మిక వర్గ కర్తవ్యం" అనే అంశంపై సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాల్గొని ప్రసంగించారు. కార్మిక వర్గంపై బీజేపీ 10 సంవత్సరాలుగా యుద్ధం చేస్తు న్నదని, కార్మిక వ్యతిరేక, మతోన్మాద బీజేపీని ఓడించాలని కార్మికులకు సూచించారు. వామపక్ష, లౌకిక శక్తులను బలపర్చాలని ,ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిం చాలని పిలుపునిచ్చారు. కనీస వేతనం ఆక్రా యిడు కమిటీ తీర్మానం ప్రకారం .. రూ.26,000 చెల్లిస్తే తప్పా సగటు కార్మికుడు బతకలేడని ఎన్నిసార్లు కేంద్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్న వేతనాలు పెంచలేదన్నారు. ఫ్లోర్ లెవెల్ మినిమం వేజ్ రోజుకు 178 రూపాయలుగా బీజేపీ నిర్వహించడం దారుణమన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను సవరించి, నాలుగు లేబర్ కోడ్ లుగా తెచ్చిందన్నారు. ఈ కోడ్ ల వల్ల కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కు కోల్పోతారన్నారు. సమ్మె హక్కు కాల రాయబడిందని, 8 గంటల పని 12 గంటలకు మార్చా రన్నారు. కోట్లాదిమంది అసంఘటితరంగా కార్మికులకు వర్తించే ఈపీఎఫ్ పెన్షన్ నెలకు పదివేలు పెంచాలని, బీజేపీకి మనసొప్పడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడానికి అంగీకరించడం లేదన్నారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించడం లేదన్నారు. 2022 విద్యుత్ సవరణ చట్టాన్ని తెచ్చి ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకొని కార్పొరేట్ విద్యుత్ కంపెనీలకు వేల కోట్ల లాభాలు కట్టబెట్టేందుకు తెగబడిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు బాటలు వేసిందన్నారు. గడచిన పదేళ్లలో 1,30,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. 2017 లో మోడీ పార్లమెంటు సాక్షిగా కనీసం మద్దతు హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. 90 శాతం నిరుద్యోగం పెరిగిందన్నారు. 100 రోజుల్లో ధరలు తగ్గిస్తానని, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర వస్తువుల చార్జీలు విపరీతంగా పెంచారన్నారు. నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదల బ్యాంక్ అకౌంట్లో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తానన్న వాగ్దానం మర్చిపోయిందన్నారు. హిందూ- ముస్లింలు ఘర్షణలు పెంచుతున్నదన్నారు. ఎలక్షన్ బాండ్స్ రూ.16 వేల కోట్లు వస్తే అందులో రూ.8262 కోట్ల రూపాయలు కేవలం బీజేపీ ఖాతాలో పడిందన్నారు. రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నదన్నారు. ఈడీ ,సీబీఐ, ఈసీ, ఐటి వంటి చట్టబద్ధ సంస్థలను తన రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు దుర్వినియోగ పరుస్తున్నదన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ బీజేపీకి ఓట్లు పెరిగిన, సీట్లు పెరిగిన ప్రమాదమే అన్నారు. బీజేపీ గెలవడం అంటే రాబోయే కాలంలో కార్మికులకు సంఘాలు ఉండవన్నారు. సమ్మె హక్కు ఉండదన్నారు. పోరాడే హక్కు ఉండదన్నారు. కనీస వేతనాలు ఉండవన్నారు. గతంలో ఉన్న జీతాలు తగ్గిస్తారన్నారు. ధరలు పెంచుతారన్నారు. పెట్టుబడి దారులకు లాభాలు, కార్మికులకు, రైతు, కూలీలకు బారాలు పెంచుతారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, కే. సునీత, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. ఎన్. రమేష్, జిల్లా కమిటీ సభ్యులు నంది మల్ల రాములు, సీఐటీయూ నాయకులు వెంకటే శ్వరమ్మ, నాగేంద్రమ్మ, పుష్ప, లక్ష్మయ్య, చంద్రమ్మ ,మద్దిలేటి ,జి. మదన్, గంధం గట్టయ్య, మున్సిపల్ కార్మికులు, గ్రామ పంచా యతీ కార్మికులు, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

హెల్పర్లకు పెండింగ్ వేతనాలు..
విడుదల చేయాలని డీడబ్ల్యూఓకు వినతి

స్థానిక అధికారుల నిర్లక్ష్యం కారణంగానే హెల్పర్లకు పెండింగ్లో వేతనాలు ఉంచారని, నిర్లక్ష్యం వీడి వారికి వేతనాలు విడుదల చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపా ధ్యక్షురాలు పీ. జయలక్ష్మి జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి, ఆత్మకూరు ప్రాజెక్టుల లోని కొత్తకోట మదనాపురం అమ్మడబాకుల సెక్టార్లో పనిచేస్తున్న అంగన్వాడీ హెల్పర్లకు గత 2021 సంవత్సరం ఆగస్టు నెల నుంచి డిసెంబర్ వరకు పెండింగ్ లో ఉన్న వేతనాలను ఇవ్వాలని కోరుతూ డీడబ్ల్యూఓ లక్ష్మీబాయికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి జయలక్ష్మి మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే అంగన్వాడి హెల్పర్లకు 2021 సంవత్సరం ఏడుగురికి ఐదు నెలల వేతనాలు మరో ఇద్దరికి సంవత్సరం పాటు వేతనాలను ఇవ్వకపోవడం మరి దారుణమన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయా లని, లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పెండింగ్ వేతనాలు ఇవ్వడంలో కాలయాపన చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, హెల్పర్లు గాయత్రి, అరుణ, శిరీష, మహేశ్వరి, మనిషా, రాజేశ్వరి, డి మహేశ్వరి పాల్గొన్నారు.

అన్ని ధరలు పెరిగినట్టే.. కూలి రేట్లు పెంచాలి

- వ్యవసాయకార్మిక సంఘం నాయకులు



వనపర్తి : "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటాపోటీ పడి ప్రతి ఆరు నెలలకోసారి నిత్యావసర సరుకుల ధరలు, ఇంటి నిర్మాణానికి అవసర మైన మెటీరియల్స్ రేట్లు మూడంతలు పెంచారని, మరి ఉపాధి కింద పనిచేస్తున్నందుకు తమ కూలి రేట్లు మూడంతలు ఎందుకు పెంచలేదు? నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల ప్రకారంగా కూలి రేటు కూడా రూ.600లు పెంచాలి" అని ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలు ప్రభుత్వాలని కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా మొత్తంగా జరుగుతున్న ఉపాధి పర్యటనలో భాగంగా సోమవారం రేవల్లి మండలం చెన్నారం గ్రామ ఊరకుంటలో జరుగుతున్న ఉపాధి పని ప్రదేశంను జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కూలీలు తమ సమస్యలను పర్యటన బృందానికి వివరించారు. గడిచిన ఐదు నెలల నుంచి వర్షాలు రాకపోవడం మూలంగా రైతుల పొలాల్లో కూలీలకు రోజు కూలి పనులు దొరకడం లేదన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా వలసల నివారణ కోసం ఉపాధి పనులు ప్రభుత్వాలు చేపడుతున్నా, ఇంత తీవ్ర కరువు ఛాయలు ఏర్పడ్డా, 44 డిగ్రీల ఉష్ణోగ్రతలో కూలీలు పనిచేస్తున్నా, 18 సంవత్సరాల నుంచి ప్రతి కుటుంబానికి 100 రోజులే పని కల్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క వ్యవసాయంలో యంత్రాలు రావడం వల్ల వ్యవసాయ కూలీలకు పని దినాలు తగ్గిపోయాయని, ఒకవైపు కరువు పరిస్థితులు, మరోవైపు వ్యవసాయంలో యంత్రాలు రావడం, కుటుంబ సభ్యుల సంఖ్య పెరుగుతుండటం వలన ప్రతి జాబు కార్డుకు 100 రోజుల పని దినాలే ఉండటం మూలంగా, పనిచేసుకునే కూలీలకు పని దినాలు సరిపోవడం లేదన్నారు.44 డిగ్రీల ఉష్ణోగ్రతల్లో మేం పని చేస్తుంటే, గతంలో ఉన్న సమ్మర్ అలవెన్స్ ను తొలగించారన్నారు. పనిముట్లకు కూడా రోజువారీ డబ్బులు ఇవ్వడం లేదని, చేసిన కష్టానికి కనీసం 15 రోజుల కోసారి కూడా డబ్బులు ఇవ్వడం లేదని తమ ఆక్రందనను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 18 సంవత్సరాలకి క్రితం కేంద్రంలో కమ్యూనిస్టుల మద్దతుతో ఏర్పడిన యూపీఏ ౧1 ప్రభుత్వం కూలీల వలసల నివారణ కోసం ఈ ఉపాధి పని తీసుకొచ్చినట్లు తెలిపారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచుతున్న సందర్భంలో కూలీల కూడా రోజు కూలి రూ.600లు పెంచాలని, పనిముట్లు ఇవ్వాలి లేదా పనిముట్లకు రోజువారిగా 20 రూపాయల చొప్పున ఇవ్వాలని పోరాటం చేస్తున్నామన్నారు. సమ్మర్ అలవెన్స్‌లు తప్పనిసరిగా కల్పించాలని, చట్టం ప్రకారంగా ప్రతి 15 రోజులకోసారి కూలి డబ్బులు చెల్లించాలని అనేకసార్లు ఆందోళనలు చేశామన్నారు. అయినా ఈ ప్రభుత్వము కూలీల తరఫున కాకుండా, కోటీశ్వరుల వైపు నిలబడి పనిచేస్తుందని అన్నారు. కూలీలు పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన పోరాటాలు నిర్వహించాలని సూచించారు.



బీఆర్ఎస్ ను బొంద పెడదాం : ఎమ్మెల్యే

వనపర్తి : అందరం కలిసికట్టుగా ఉందాం అభివృద్ధిలో ముందడుగు వేద్దాం.. బీఆర్ఎస్‌ను బొంద పెడదాం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలోని నాయకులు సత్య శీలా రెడ్డి, అచ్యుత రామారావు ల ఆధ్వర్యంలో జంప్లతాండ, బుద్ధారం గ్రామాలకు చెందిన ఎంపీటీసీ విష్ణు శ్రీదేవి, మాజీ సర్పంచ్ మాజీ వార్డు సభ్యులతో పాటు దాదాపు 150 మంది బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని, ఇందిరమ్మ కాలం నుంచి నిరుపేదలైన గిరిజనుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో అభివృద్ధి పథకాలు చేపట్టిందనిఅన్నారు. బుద్ధారం రిజర్వాయర్ ఏర్పాటులో భూములు, కోల్పోతున్న రైతుల వివరాలను ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డితో మాట్లాడానన్నారు. ఎక్కడ ఎవ్వరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అందరికీ సమన్యా యం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బుద్ధారం, అనుబంధ తండాలలో ఎలాంటి సమస్యలు ఉన్న గుర్తించి వెంటనే పరిష్కరించుకుందామని అన్నారు. పదేళ్ల బీఆర్ ఎస్ పాలనలో కేవలం హామీలు ఇచ్చారు తప్పా, ఎక్కడ అమలు చేయలేదన్నారు. కమిషన్లు వచ్చే పనులపై దృష్టి సారించారు తప్ప, గ్రామాల సమస్యలను గాలికి వదిలేసారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసి నిరుపేదల అభివృద్ధికి నడుం కట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు నాయకులు సత్య శిలా రెడ్డి, స్థానిక నాయకుడు జాంప్లా నాయక్, చంద్రయ్య పెంటరావు, కోటిరెడ్డి, కోదండం, శంకర్‌నాయక్, నరేందర్‌గౌడ్, మధుకర్, హేమ్య నాయక్, రవీందర్ పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థికి బంపర్ మెజార్టీ ఇవ్వాలి..

ఉమ్మడి జిల్లా నుంచి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ని అడిగి, కొడంగల్ తర్వాత వనపర్తి నియోజకవర్గానికి ఎక్కువ నిధులు తెస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన వనపర్తి పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తనను మెజారిటీతో గెలిపించినట్లుగానే ప్రస్తుత ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వనపర్తి పట్టణంలో కొంతమంది నాయకులు ఎమ్మెల్యే ఏం చేస్తలేడు ఏం డెవలప్మెంట్ ఎక్కడుంది అని మాట్లాడుతున్నారని చెప్పారు. ఎమ్మెల్యేగా ఒక టెంకాయ కొట్టిండా, ఒక మట్టి పోసిండ్రా, ఒక్క కాంక్రీట్ వేసినరా అని వనపర్తి పట్టణంలో కొంతమంది నాయకులు చర్చించుకుంటున్నట్లు తెలిసిందన్నారు. గత పాలకులు 246 కోట్లు బిల్లులు పెండింగ్ లో పెట్టిన విషయం ఎవరికీ తెలుసో చెప్పాలన్నారు. మెడికల్ కాలేజీ వాళ్లకు, రోడ్డు వైండింగ్ వాళ్లకు, గ్రామ పంచాయతీ వాళ్లకు, మున్సిపాలిటీ వాళ్లకు బిల్లులు పెండింగ్ పెట్టారన్నారు. మొత్తం లెక్కలతోసహా తనతో ఉన్నదని, పెండింగ్ లో ఉన్న బిల్లులు చాలామందికి ఇప్పించానన్నారు. ఇంకా అన్ని త్వరలోనే వన్ బై వన్ మొత్తం ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి వనపర్తి పరిస్థితి మొత్తం చెప్పానన్నారు. వనపర్తి పాలిటెక్నిక్ చరిత్ర గల కోట అభివృద్ధి కోసం రూ. 22 కోట్లు నిధులు విడుదల చేయించామన్నారు. వనపర్తి లో డ్రైనేజీలు, సీసీరోడ్లు, పీర్లగుట్ట రోడ్డు, నీళ్ల ట్యాంకీలకు ఇప్పటికే రూ.36 కోట్లు విడుదల చేయించానన్నారు.కొడంగల్ తర్వాత వనపర్తి కి ఎక్కువ నిధులు తీసుకొచ్చే బాధ్యత తనదని, డెవలప్మెంట్ ఎట్లా చేయాలో తెలుసన్నారు. నియోజక వర్గ అభివృద్ధి తన బాధ్యతని, ఎంపీని గెలిపించుకునే బాధ్యత తనతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలని సూచించారు.

జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల పట్టాలిస్తా..

వనపర్తిలో జర్నలిస్టులు ఎవరూ భయపడవలసిన అవసరం లేదని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. జర్నలిస్టులకు ప్లాట్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని, అవసరమైతే సీఎంతో మాట్లాడుతానని, అపోహలు వద్దన్నారు. కొంతమంది తన పట్ల రాంగ్ మెసేజ్ ఇస్తున్నారని, ఎలాంటి పద్ధతి మంచిది కాదని అందరికీ ప్లాట్లు ఇప్పిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్స్ చీర్ల సత్యం, విభూతి నారాయణ, భాష నాయక్, నక్క రాములు, బ్రహ్మం చారి చంద్రకళ కృష్ణయ్య యాదవ్ జయసుధ గౌడ్ మిత్ర యాదగిరి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు వాల్యా నాయక్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అసె ంబ్లీ కన్వీనర్ ఎండి రహీం ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ ఎస్సీ సెల్ వనపర్తి పట్టణ అధ్యక్షులు కృష్ణబాబు, కో ఆప్షన్ మెంబర్స్, మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మోసపూరిత వాగ్దానాలు నమ్మొద్దు

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి శ్రీనివాసరెడ్డి



ఆత్మకూరు : ప్రస్తుతం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వాగ్దానాలు నమ్మవద్దని మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆత్మకూరు పట్టణంలో సోమవారం మధ్యాహ్నం తిరుమల ఫంక్షన్ హాల్ లో ఆత్మకూరు, అమర చింత ఉమ్మడి మండలాల బీఆర్ఎస్ కార్యకర్తల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగినది. ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ముఖ్య అతిథిగా మన్నె శ్రీనివాస్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వాగ్దానాలు నమ్మవద్దని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దా నాలలో రైతుల రుణమాఫీ అమలు కాలేదని, కేసీఆర్ చేసిన పథకాలు ఆదర్శమని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీ ఏమైందని? ఆయన ప్రశ్నించారు, నోట్ల రద్దుచేసి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా కల్పించలేదని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు అన్ని రకాల పథకాలు అభివృద్ధి పథంలో నడిపించాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ ,దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ,జెడ్పీటీసీ శివరంజని ,ఆత్మకూరు వైస్ ఎంపీపీ కోటేశ్వర్ ,అమర చింత వైఎస్ ఎంపీపీ బాల్రెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి ,అమరచింత మున్సిపల్ చైర్మన్ మంగమ్మ, ఆత్మకూరు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, అమర చింత మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్ ,మున్సిపల్ కౌన్సిలర్లు ,కోఆప్షన్ సభ్యులు, ఎస్ సి సెల్ ల్ అధ్యక్షులు, బీసీ సెల్ నాయకులు ,టిఆర్ఎస్ పార్టీలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : హామీలను చూపి అధికారం పొందిన కాంగ్రెస్ పార్టీని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో చిత్తుగా ఓడించాలని మహబూబ్ నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామ ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ నాయకుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ మాట్లాడారు. కాంగ్రెస్ చెప్పిన ఆరు గ్యారంటీలలో ప్రజలకు ఏ పథకం ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. రేవంత్ రెడ్డి రాజకీయాల ఎదుగుదల కోసం ఆరాటం చెందుతూ ఇచ్చిన హామీలను మరిచా రన్నారు. కళ్యాణలక్ష్మి,రైతు బంధు, రుణమాఫీ, కరెంటు, సిలిండర్ల పంపిణీలో ఏ ఒక్కటి సరిగ్గా అమలు కాలేదన్నారు. బీజేపీ మతాలను చూపిస్తూ, కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలు చేసే తీరును ప్రజలు గమనించి పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీగా గెలిపిం చాలని కోరారు. అనంతరం మాజీ మంత్రి శ్రీని వాస్ గౌడ్ మాట్లాడుతూ...ప్రజలు ఆశ పడి ఒక్కసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు కానీ.. పథకాలు అమలు అయ్యాయా ఒక్కసారి నెమరు వేసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు నిక్కచ్చిగా పనిచేస్తూ అందరినీ కలుపుకుపోయి బలోపేతం చేయాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటిగా కలిసి బీఆర్ఎస్ పార్టీని ఓడించాలని చూస్తున్నాయని, అందుకు రేవ ంత్ రెడ్డి ఓటుకు నోటు కేసు వ్యవహారం నిదర్శన మన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి,ఎన్నికల పరిశీలకులు పల్లె రవి,స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి,జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్,మాజీ జెడ్పీటీసీ బాలమనెమ్మ, మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, వైస్ ఎంపిపి యాదమ్మ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్, మాజీ సర్పంచులు కురుమూర్తి, శివశంకర్, శ్రావణి, కోట్ల రాములమ్మ, శ్రీనివాసులు, ఆంజనేయులు, అరుణరమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | ఏప్రిల్ 23, 2024 | www.navatelangana.com

మే డే లో కార్మికులు తప్పనిసరి పాల్గొనాలి

• సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు

నవతెలంగాణ- కల్వకుర్తి

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే లో కార్మికులు తప్పనిసరి పాల్గొనాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం జరిగిన మేడే సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మేడే స్ఫూర్తితో హక్కుల కోసం మరిన్ని పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లను బీజేపీ ప్రభుత్వం తెచ్చిందన్నారు. కార్మిక సంఘాలు పెట్టుకునే హక్కు కోల్పోవడమే కాకుండా సమ్మె చేసే హక్కును సైతం కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని మండిపడ్డారు. 8 గంటల పని విధానం రద్దుచేసి 12 గంటల పని విధానం తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. కోట్లాదిమంది కార్మికులకు వర్తించే పిఎఫ్ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శి ప్రభాకర్, యాదయ్య, ఎల్ఐసి యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి ప్రసన్నకుమార్, కార్మిక సంఘాల నాయకులు వీరయ్య శ్రీనివాసులు, శ్రీశైలం పాల్గొన్నారు.

మల్లికార్జున నాటక ప్రదర్శన కు విరాళం..

నవ తెలంగాణ వెల్దండ

మండల పరిధిలోని పోతేపల్లి గ్రామంలో ప్రదర్శిస్తున్న శ్రీ మల్లికార్జున నాటక ప్రదర్శనకు గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు తగుళ్ల కొండల్ యాదవ్ రూ. 15 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కొండల్ యాదవ్ మాట్లాడుతూ అంతరించిపోతున్న కళలను ప్రోత్సహిస్తూ నా వంతుగా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చయ్య గౌడ్ , బక్కయ్య గౌడ్, చంద్రయ్య, చిన్న జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతమే నా ప్రథమ కర్తవ్యం..

• కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి.

నవతెలంగాణ - ఊరుకొండ

కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటినుండి ఇప్పటివరకు పార్టీ బలోపేతమే నాప్రథమ కర్తవ్యంగా భావించి అహర్నిశలు కృషి చేస్తున్నానని మాదారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. ఊర్కొండ మండలంలోని ఉరుకొండపేట గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలోని డిఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో మాదారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి సమక్షంలో అదేవిధంగా డిసిసి ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమి, మండల సోషల్ మీడియా కన్వీనర్ షైబాజ్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, చుక్క పురం అంజయ్య గౌడ్, మేకల శ్రీనివాసులు, ఎండి మన్సూర్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ధ్యాప నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీపై అపారమైన నమ్మకంతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ప్రతి నాయకుడికి కాంగ్రెస్ పార్టీ అండదండలు మెండుగా ఉంటాయని ఆయన అభయమించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ఆపదలోన్న వారికి ఆపద్బాంధవుడు అనిల్ రెడ్డి..

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండలంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా నేను ఉన్నానంటూ బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు చేయూతను అందిస్తున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు అనికాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. ఊరుకొండ మండల పరిధిలోని బొమ్మరాశిపల్లి గ్రామానికి చెందిన అభిలాష్(25) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తలసాని అనిల్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ 5వేల ఆర్థిక సాయం అందజేశారు.కార్యక్రమంలో టిఎఆర్ యువసేన సభ్యులు చెరుకు వెంకటేష్, మల్లేష్ గౌడ్, ఎండి లాల్ పాషా, శ్రీను గౌడ్, ఆంజనేయులు గౌడ్, వెంకటయ్య, చిన్నయ్య, చెరుకు మల్లేష్, నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు ఉన్నారు.

భారీ బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలి

• యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోడిదల రాము



నవతెలంగాణ - తిమ్మాజీపేట

నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మల్లురవి ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు బిజినపల్లి మండల కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా రానున్నారు. ఈ కార్యక్రమానికి విజయవంతం చేసేందుకు అశేష జనావళి తరలివచ్చి కాంగ్రెస్ పార్టీ సత్తాను చాటాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోడిదెల రాము పిలుపునిచ్చారు. సోమవారం తిమ్మాజీపేట మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి లక్షలాది ఓట్ల మెజార్టీతో విజయం సాధిస్తారని అన్ని వర్గాలకు సుపరి చితుడుగా ఉన్న డాక్టర్ మల్లురవి విజయం ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. గతంలో ఎంపీగా ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేసి గెలుపు ఓటములకు సంబంధం లేకుండా ప్రజల మధ్య ఉంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రక్షణగా నిలిచారని మల్లు రవి విజయం పార్లమెంటు ప్రజల విజయమన్నారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు మండల అధ్యక్షులు వరుణ్ కుమార్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సహదేవ్ నాయకులు సచిన్ శంకర్ రవి శంకర్ తదితరులు వున్నారు

నేషనల్ ఉమెన్స్ రైట్స్ జస్టిస్ మూమెంట్ నాగర్ కర్నూల్ యూత్ ప్రెసిడెంట్‌గా రోడ్డ నాగేష్ యాదవ్

నవతెలంగాణ- పెంట్లవెల్లి



పెంట్లవెల్లి మండలానికి చెందినటువంటి రోడ్డ నాగేష్ యాదవ్ ను నేషనల్ ఉమెన్స్ రైట్స్ జస్టిస్ మూమెంట్ నాగర్ కర్నూల్ యూత్ ప్రెసిడెంట్ గా జాతీయ అధ్యక్షులు మహమ్మద్ అర్షత్ ఖాన్ మరియు జాతీయ చీఫ్ సెక్రటరీ సయ్యద్ షబ్బీర్ ఆలీ నాయకత్వన సోమవారం ఎన్నుకున్నారు.

ఉపాధి హామీ కూలీలకు బిందెల పంపిణీ

నవతెలంగాణ - తిమ్మాజీపేట



జాతీయ ఉపాధి హామీ కూలీలకు తిమ్మాజిపేట మండల కేంద్రంలో తాగునీటి బిందెలను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో లక్ష్మీదేవి తెలిపారు. సోమ వారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో గ్రామపంచాయతీ తరఫున ఫీల్డ్ అసిస్టెంట్ జోగు శేఖర్ 30 బిందెలను పంపిణీ చేశారు. అలాగే ఎండలు ఎక్కువగా ఉండడంతో కూలీలకు నీడ కోసం గ్రీన్ టెంటు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

సీఐ ఆఫీసు మార్పు, ప్రారంభం : ఎస్పీ

నవతెలంగాణ-నాగర్ కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పైన ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫీసును, ఎడమ ప్రక్కన ఉన్న రిసెప్షన్ బిల్డింగ్ లోకి మార్చారు. ముందుగా బిల్డింగ్ పక్కన ఎస్పీ ఒక మొక్క నాటి, కొత్త బిల్డింగు ప్రారంభోత్సవం చేశారు. ఇప్పటినుండి కొత్త సీఐ ఆఫీస్ నుండే ప్రజలకు సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్, జిల్లా ఏఆర్ అడిషనల్ ఎస్పీ టీప భరత్ , నాగర్ కర్నూల్ జిల్లా డిఎస్పి శ్రీనివాస్, సిఐ కనకయ్య తోపాటు సబ్ డివిజన్ లో ఉన్న సిఐలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

శ్రీ బుగ్గ వెంకటేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణానికి 50 లక్షలు మంజూరు

నవతెలంగాణ-నాగర్ కర్నూల్ రూరల్



నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలంలోని పెద్దపల్లి గ్రామంలో పురాతన దేవాలయం శ్రీ బుగ్గ వెంకటేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణ పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, గత ప్రభుత్వంతో మాట్లాడి పెద్దపల్లి గ్రామంలోని పురాతన దేవాలయమైన శ్రీ బుగ్గ వెంకటేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణం కోసం 50 లక్షలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. గ్రామంలోని ప్రజలందరూ ఈ దేవాలయం పునర్నిర్మాణంలో తమ వంతు భాగస్వాములు కావాలని కోరారు. దేవాలయం నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయించాలని గ్రామ కమిటీ పెద్దలకు సూచించారు. అనంతరం మర్రి జనార్ధన్ రెడ్డిని గ్రామ ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గంట్రావుపల్లి కి వర్తించని మహాలక్ష్మి

• బస్సు సౌకర్యాం నోచుకోని గంట్రావుపల్లి
• ఇబ్బందులకు గురవుతున్న మూడు గ్రామాల ప్రజలు
• పట్టించుకోని అధికారులు, గ్రామాల నాయకులు



అన్నీ ఉన్నా అల్లుని నోట్లోఅన్నట్లు శని అన్న సామెత గంటరావుపల్లి నారాయణ పల్లి మహాసముద్రం గ్రామాలకు వర్తిస్తుంది. రోడ్డు బాగా ఉన్నాయి. గతంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉన్నది. కానీ కోవిడ్ కారణంగా ఆయా గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం మళ్లీ కల్పించడంలో ఆటో అధికారులు కానీ, గ్రామ పెద్దలు కానీ పట్టించుకోకపోవడంతో బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించలేకపోయారని ప్రజలు తెలిపారు.

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని గంట్రావుపల్లి స్టేజి నుంచి నారాయణ పల్లి, గంట్రావుపల్లి, మహాసముద్రం, గ్రామస్తులు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించ కపోవడంతో పలు ఇబ్బందులకు గురౌవుతున్నారు. అంతే కాక 60 ఏండ్ల చరిత్ర ఉన్న మర్రిచెట్టును ఇటీవల రోడ్డు వెడల్పు కారణంగా కొట్టివేయడం జరిగిందన్నారు. నీడనిచ్చి సేద తీర్చే మర్రి చెట్టు లేకపోవడంతో ఎండకు ఎండుతూ వానకు తరుస్తూ ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు గ్రామస్తులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామాల ప్రజలు రోడ్డుకు దూరంగా ఉండడం వల్ల ఇన్ని కష్టాలు వచ్చాయన్నారు. ఉన్న బస్సును పునరుద్ధరించకపోవడంతో వ్యాపారస్తులు, విద్యార్థులు, వైద్య సౌకర్యానికి దూరమౌతున్నారు.అంతేకాక కాక కొన్నిసార్లు ప్రాణాలకు ముప్పు జరిగినది జరిగిన సంఘటనలు చోటుచేసుకోలేకపోలేదు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రవేశ పెట్టిందని మురడం తప్ప దాన్ని ఉపయోగించు కోలేకపోతున్నామని మహిళలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు బసౌకర్య లేనందున ప్రైవేట్ స్కూల్ బస్సులను ఆశ్రయిస్తున్నారు. చదివించడానికి స్కూల్ ఫీజుకే కష్టమవుతున్న తరుణంలో మళ్లీ స్కూల్ బస్సు కట్టడం ఇబ్బందిగా ఉందని తల్లిదండ్రులు బాధను వ్యక్తం చేస్తున్నారు. ఈ మూడు గ్రామాల ప్రజలు ఆటోలను ఆశ్రయించడంతో ఉన్న ఆటోలు కూడా తమకు నష్టం వస్తుందని చార్జీలు పెంచడం వల్ల, ఆటోలలో మంది ఉంటే కానీ వెళ్ళని పరిస్థితులు ఏర్పడడం వల్ల అర్జెంటుగా ఇబ్బంది కలుగుతుందనీ, సమయం వృధా అవు తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళలో ఆరు కిలోమీటర్లు నడచి వెళ్లడం వల్ల చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. అంతేకాక ఇప్పుడు ఎండాకాలం కావడంతో ఎండ తీవ్రత కూడా చాలా ఉండడంతో ప్రయాణికులు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు గ్రామ పెద్దలు స్పందించి బస్సును పునరుద్ధరి ంచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బస్సును పునరుద్ధరించాలి



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని చాలా సంతోష పడ్డాం. కానీ తమ గ్రామాలకు ఆర్టీసీ ఎర్ర బస్సు సౌకర్యం లేదు.ఉచిత బస్సు సౌకర్యం తమకు ఉపయోగపడడం లేదు. అధికారులు కానీ గ్రామ పెద్దలు గాని పట్టించుకోని బస్సు పునరుద్దరణ చేస్తే ఉపయోగ ఉంటుంది.

చాకలి అలివేల, గ్రామస్తురాలు

ఆర్టీసీ ఎర్ర బస్సు గ్రామానికి రావడం లేదు



కోవిడ్ వచ్చినప్పటి నుంచి గ్రామానికి వస్తున్న ఆర్టీసీ ఎర్ర బస్సు తమ గ్రామానికి రావడం లేదు.ఇట్టి విషయాన్ని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన ఎలాంటి స్పందన లేదు. పార్టీలను పక్కన పెట్టి ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ కోసం ఐకమత్యంగా కృషి చేద్దాం. ఇందుకు గ్రామ పెద్దలు ముందుకు రావాలని ఆయన కోరారు.

చీర్ల కృష్ణయ్య బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు.

నాల్గోవ రోజున ఆరు నామినేషన్లు : కలెక్టర్

నవ తెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్ లోక్ సభ (12) పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి నాల్గోవ రోజు సోమవారం ఆరు (06) నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, తెలిపారు. 01)పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా ప్రసంగి ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, 02) అలయన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్ పార్టీ (ఆదార్ పార్టీ) అభ్యర్థిగా అంబోజు రవి ఒక సెట్టు నామినేషన్ పత్రాలు,03)ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి తరఫున వారి సతీమణి రాజ బన్సీ దేవి మల్లు, రెండవ సెట్టు నామినేషన్ పత్రాలు, 04)భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా రేపల్లె శివ (ఆర్.ఎస్) ప్రవీణ్ కుమార్, రెండవ సెట్టు నామినేషన్ పత్రాలు, 05)భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోతుగంటి రాములు,. ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, 06)భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోతుగంటి భరత్ ప్రసాద్, రెండవ సెట్టు నామి నేషన్ పత్రాలు, దాఖలు చేశారని వివరి ంచారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఇప్పటివరకు మొత్తం 09 నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు.

ఇందిరమ్మ రాజ్యం లోనే పేద ప్రజలకు న్యాయం : మంత్రి జూపల్లి



నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

తెలంగాణ రాష్ట్రం లో ఇందిరమ్మ రాజ్యం లోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని మంత్రి జూపల్లి అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈ రోజు కొల్లాపూర్ మండలం, మాచినేనిపల్లి ఎన్మన్ బెట్ల, సింగోటం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మహిళా సంఘాల సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్. టూరిజం.సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి గ్రామ ప్రజలతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఇందిరమ్మ రాజ్యం లోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని 2 నెలల్లో సెంట్రల్ లో ప్రభుత్వం ఏర్పడుతుందని జూపల్లి కృష్ణారావు రావు అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని సభను విజయవంతం చేయలన్నారు.

డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయులు రిపోర్ట్ చేయాలి.

• డీఈవో గోవిందరాజులు

నవతెలంగాణ కందనూలు



జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పని సర్దుబాటు పై ఉపనియామకం ద్వారా జిల్లాలోని వివిధ పాఠశాలల్లో కొనసాగుతున్న ఉపాధ్యాయులు ఈ విద్యా సంవత్సరం మంగళవారం పాఠశాలల చివరి పని దినం రోజున తమతమ మాతృ పాఠశాలల్లో రిపోర్ట్ చేయాలని డీఈఓ గోవింద రాజులు సోమవారం సాయంత్రం ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరం వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీల ఆధారంగా పని సర్దుబాటు పై ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై కొనసాగుతున్న ఉపాధ్యాయులు మంగళవారం పాఠశాలల చివరి పని దినం రోజున తమ మాతృ పాఠశాలలో రిపోర్ట్ చేయాలని, రిపోర్ట్ చెయ్యిని ఉపాధ్యాయుల జీతాలను నిలుపుదల చేస్తామని ఆయన సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ - ఉప్పునుంతల



ఉప్పునుంతల మండలంలోని సోమవారం ఐదు గ్రామాలలోని ఉప్పరపల్లి, కంసానిపల్లి, తాడూరు, మామిళ్ళపల్లి, పెనిమెల్ల గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామ ఐకెపి సమాఖ్య సంఘాల ద్వారా కలిసి సెంటర్లను ప్రారంభించినట్లు ఏపీఎం సైదులు తెలిపారు. వడ్ల క్వింటాల్ ధర ఏ గ్రేడ్ రకానికి 2203 రూ, బి గ్రేడ్ రకానికి 2183 రూపాయలుకు ప్రభుత్వం కొనుగోలు చేయనుంది. వరి దాన్యంలో తేమశాతం 14శాతం ఉండేటట్లు చూసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు గమనించి దళారులను ఆశ్రయించి వారి చేతిలో మోసపోకుండా మీ యొక్క వరి ధాన్యాన్ని తేమశాతాన్ని తగ్గించి, వరి ధాన్యాన్ని శుభ్రపరచి ప్రభుత్వ కనీస మద్దతు ధరకు అమ్ముకోవాలని రైతులకు ఏపీఎం సైదులు కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సైదులు తోపాటు పంచాయతీ కార్యదర్శి రాజేష్, మహిళా సంఘాల మహిళలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల పాల్గొన్న మాజీ జెడ్పిటిసి

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం, దుల్య నాయక్ తాండ కు చెందిన బద్య నాయక్ ప్రథమ కుమారుని వివాహ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొల్లాపూర్ మాజీ జడ్పిటిసి హన్మంతు నాయక్ మరియు గ్రామ నాయకులు యువకులు నూతన వధువరులను ఆశీర్వదించారు.

ప్రజా పాలనకే పట్టం కట్టాలి

• టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చారగొండ వెంకటేష్..

నవతెలంగాణ కందనూలు



ఇటీవల రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రంలో కొనసాగిస్తున్న ప్రజాపాలనకు పట్టం కడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో నాగర్ కర్నూల్ స్థానం నుండి పోటీ చేస్తున్న మల్లు రవిని మూడు లక్షల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని టీపీసీసీ సి సి ప్రధాన కార్యదర్శి చారకొండ వెంకటేష్ కోరారు సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలు దళితులు గిరిజనులు అగ్ర వర్ణాలలోని పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేయడం వల్లే నేడు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని సంక్షేమ పథకాలు మరింత వేగవంతంగా అందేందుకు రాబోయే పార్లమెంటు ఎన్నికలలో డాక్టర్ మల్లు రవిని నాగర్ కర్నూల్ నుండి వంశీ చంద్ రెడ్డిని మహబూబ్ నగర్ నుండి గెలిపించాలని కోరారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్న పది సంవత్స రాలలో తెలంగాణ ప్రాంత అభివృద్ధికి ఏనాడూ కృషి చేయలేదన్నారు. ఈ ప్రాంతంలో బీజేపీ, బిఆర్ఎస్ లకు ఓటు అడిగే హక్కు లేదని మండిపడ్డారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో విద్వేషాలను పక్కనపెట్టి మాదిగ ఓట్లతో గట్టెక్కేందుకు చేస్తున్న కుట్రను తిప్పి కొట్టి ఆ పార్టీల భ్రమలను తొలగించాలని కోరారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజినపల్లిలో భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరు కావడం జరుగుతుందని దానిని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ పార్లమెంట్ కన్వీనర్ పోలెభాస్కర్ కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు నాయకులుజెట్టి వెంకటేష్ ఎరుకుల సంఘం నాయకులు కూరాకుల శ్రీనివాసులు ,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మిద్దె మల్లేష్ పార్లమెంటు కన్వీనర్ రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష

• సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రెటరీ డి. ఎస్ చౌహాన్.



నవతెలంగాణ కందనూలు

పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్ చౌహాన్ సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రంలో జరుగుతున్న వరి కొనుగోలు కేంద్రాల పనితీరును, అధికారులను అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ మరియు వ్యవసాయ అధికారులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అందుబాటులో ఉండాలని రైతులు తెచ్చే దాన్యము వర్షాలకు తడవకుండా టార్పాలిన్ కవర్లను అందుబాటు లో ఉంచాలని, ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొంటామని రైతులకు భరోసా కల్పించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా ఐడిఓసి కార్యాలయం ఎన్ఐసి హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సీతారామారావు, జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు మరియు పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

సలేశ్వరం జాతర పకడ్బందీ బందోబస్తు: ఎస్పీ

నవతెలంగాణ-నాగర్ కర్నూల్ రూరల్



నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అడవులలోని లింగాల మండలం లో ఉన్న సలేశ్వరం జాతర ఈనెల 22 23 24 వరకు నిర్వహిస్తారు. సలేశ్వరంకు వెళ్లే దారులు చాలా ఎక్కువ ఇరుకుగా ఉంటాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 300 మంది పోలీసు సిబ్బంది గాక, అదనంగా గద్వాల, వనపర్తి పోలీసులతో కూడా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. ట్రాఫిక్ కి సంబంధించి ఎలాంటి సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఒకవేళ వర్షం కారణంగా ఏమైనా ఇబ్బంది వస్తే ఒక జెసీబీ, ట్రాక్టర్ వంటి వాహనాలను రెడీగా ఉంచామని చెప్పారు. నల్లమల అడవులలో ఉన్న సలేశ్వరం జాతరకు దాదాపుగా 2 లక్షల మంది భక్తులు వస్తారని తెలిపారు. వాళ్లకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల
మంగళవారం | ఏప్రిల్ 23, 2024 | www.navatelangana.com

సొంతగూటికి ధన్వాడ జెడ్పీటీసీ

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా ధన్వాడ జెడ్పీటీసీ విమల అంజి యాదవ్ నారాయణపేట జిల్లా పార్టీ కార్యాలయంలో పాలమూరు లోక్ సభ అభ్యర్థి భారతీయ జనతా పార్టీ అఖిలభారతీయ ఉపాధ్యక్షురాలు డీ కే అరుణ సమక్షంలో బీజేపీలో చేరారు. గతంలో ధన్వాడ జెడ్పీటీసీగా బీజేపీ తరపున ఎన్నికై బీఆర్ఎస్‌లో చేరిన విమల అంజి యాదవ్ తమ అనుచరులతో కలిసి సోమవారం భారతీయ జనతా పార్టీలో చేరారు.ఆయన్ని పార్టీలోకి అరుణ ఆహ్వానించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ విమల, అంజి యాదవ్ మాట్లాడుతూ మోడీ మరోసారి ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షతో ఉన్న మమ్మల్ని పార్టీలోకి ఆహ్వానించి ఆదరించబోతున్న డీకే అరుణ , జిల్లా రాష్ట్ర పదాధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగరావ్ నామాజీ, కొత్త కాపురతంగ్ పాండు రెడ్డి, సీని యర్ నాయకులు పీ. రామచంద్రయ్య, సుంకు ఉమేష్, గోవర్ధన్ గౌడ్, జిల్లా అధ్యక్షులు పగుడాకుల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ జీకే. నర్సింహులు యాదవ్, సత్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు. డీకే అరుణ మాట్లాడుతూ పాలమూరు కార్యకర్తల్లో ఉత్సాహం పెరుగుతుందని, ఈఉత్సవాన్ని విజయం చేరేవరకు కొనసాగించాలని కార్యకర్తలను కోరారు.

రూ.7.65లక్షల సీజ్

జోగులాంబ గద్వాల : లోక్‌సభ ఎన్నికల కోడ్‌లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో, సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీలలో భాగంగా సోమవారం ఎలాంటి రశీదు లేని రూ.7,65,600లను పోలీస్ అధికారులు సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి అప్పగించినట్లు ఎస్పీ రితిరాజ్ తెలిపారు. గట్టు కేంద్రంలో చేపట్టినా వాహనాల తనిఖీల్లో రూ.4 లక్షలు, బల్గేరా చెక్ పోస్టు దగ్గర చేపట్టినా వాహన తనిఖీల్లో రూ.2 లక్షల 50 వేలు, ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పుల్లూరు చెక్ పోస్టు దగ్గర చేపట్టినా వాహన తనిఖీలలో ఒక వాహనం లో ఎలాంటి రశీదు లేని రూ.58,100లు, మరొక వాహనంలో రూ.57,500లు, మొత్తం రూ.7,65,600లను సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని, ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు , పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకువెళ్లాలని సూచించారు.

మెడికల్ కళాశాల నిర్మాణ పనులను పూర్తి చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నారాయణపేటటౌన్ : నారా యణపేట జిల్లాలో ఏర్పాటు చేసే మెడికల్ కళాశాల నిర్మాణ పనులను నెలాఖరు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం నారాయణపేట మండలంలోని అప్పక్‌పల్లి గ్రామ సమీపంలో నిర్మిస్తున్న నూతన జిల్లా ఆస్పత్రి భవనంలో కొనసాగుతున్న మెడికల్ కళాశాల వసతి, సౌకర్యాల పనులను పరిశీలించారు. నూతన జిల్లా ఆసుపత్రి భవనం లోని రెండో అంతస్తులో పూర్తి కావస్తున్న మెడికల్ కళాశాల తరగతి గదులు, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపన్యాసకుల గదులు, లైబ్రరీ, ల్యాబ్లు, అడ్మిన్ బ్లాక్, అనాటమీ డిపార్ట్మెంట్, ఫిజియాలజీ, బయో కెమిస్ట్, ల్యాబ్లు, లెక్చర్ హాల్స్, ప్రొఫెసర్స్ రూమ్స్, ట్యూటర్ రూమ్స్, డెమో రూమ్స్, ఫార్మసీ స్టోర్ రూమ్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ నెలాఖరు నాటికి పనులన్నీ పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన గదుల ముందు ఆయా డిపార్ట్మెంట్‌ల బోర్డులను పెద్ద అక్షరాలతో రాయిం చాలని సూచించారు. ప్రస్తుతం రాసి ఉంచిన బోర్డులతో పాటు అక్షరాలు కూడా చిన్నగా ఉన్నాయని, పెద్ద అక్షరా లతో పెద్ద బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అంతకు ముందు కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో గల మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గదిలో అధికారులతో మెడికల్ కాలేజీకి అవసరమైన వైద్యుల జాబితాను పరిశీలించారు. మెడికల్ కాలేజీలో విధులు నిర్వహించే వైద్యుల హాజరును బయోమెట్రిక్ ద్వారా నమోదు చేయాలని సూచించారు. మొత్తం 19 మంది వైద్యుల ఆధార్ కార్డులతో బయోమెట్రిక్ హాజరు కు అనుసంధానం చేయాలని తెలిపారు. ఆసుపత్రి పై అంతస్తులో ఇటీవలే ఏర్పాటు చేసిన కొత్త వార్డును, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య విద్య డీ.ఎం.ఈ శివ ప్రసాద్, మహబూబ్ నగర్ మెడికల్ కాలేజి డైరెక్టర్ డాక్టర్ రమేష్, నారాయణపేట మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ రాంకిషన్, టీఎస్ ఎంఐడీసీ ఈఈ జైపాల్ రెడ్డి, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్ కుమార్, ఆర్ఎంవో పావని తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరికల జోరు



ఊట్కూర్ : ఊట్కూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీలో చేరికల పరంపర కొనసాగుతుంది. మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చంద్‌రెడ్డి సమక్షంలో నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ,మహబూబ్ నగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్ల వంశీధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరూ మీ వెంట మేము ఉంటాము అంటూ ముందుకువస్తున్నారు.

ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో..

మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మండలం నుంచి భారీ మెజార్టీ అందించాలని ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు , అభిమానులు ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్తున్నామని అంటున్నారు. ఎమ్మెల్యే ఎన్నికల ముందు మాజీ మంత్రి స్వర్గీయ వై. ఎల్లారెడ్డి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఊట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నాయకులు, అభిమానులు కాంగ్రెస్‌లో చేరారు. ఇటీవల ఊట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి తోపాటు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం మండలంలోని చిన్నపొర్ల గ్రామ మాజీ సర్పంచ్ మాలి పటేల్ రవీందర్‌రెడ్డి తోపాటు కొందరు వార్డ్‌మెంబర్లు, అభిమానులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీటిని పరిశీలిస్తే కాంగ్రెస్ పార్టీలో చేరికల పరంపర జోరుగా కొనసాగుతుంది. మండలంలో హస్తం గూటికి ఇంకా ఎంతమంది మండల గ్రామ నాయకులు కార్యకర్తలు చేరతారో అన్న ప్రశ్న ప్రజల్లో వ్యక్తమవుతోంది.

కాంగ్రెస్‌లో చేరిక..



ఊట్కూర్ మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ తోపాటు వార్డ్ మెంబర్లు తదితరులు మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్‌రెడ్డి , బీ.కే.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలకృష్ణారెడ్డి , మక్తల్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి , కాంగ్రెస్ మండల నాయకులు , ఊట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ సూర్య ప్రకాశ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి , బస్వరాజ్ గౌడ్ , దుర్గం శ్రీనివాస్ , లింగం, మొట్కూర్ మోహన్ రెడ్డి , ఎల్కోటి నారాయణరెడ్డి , లక్ష్మీకాంత్ రెడ్డిలతో పాటు కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప బండారు ఉత్సవాలో చల్లా ..



మండలంలోని పెద్ద పొర్ల గ్రామంలో కురువ సోదరులు నిర్వహించిన కలిమిర లింగేశ్వరస్వామి , బీరప్ప బండారు ఉత్సవాల్లో మహబూబ్ నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీధర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ ఎంపీగా తాను గెలువాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డు విగ్నేశ్వర్ రెడ్డి, బీ కే ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలకృష్ణారెడ్డి , మక్తల్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి , కాంగ్రెస్ యువ నాయకులు కొత్తకోట సిద్ధార్థ రెడ్డి , కాంగ్రెస్ మండల నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి , ఊట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి , ఎల్కోటి లక్ష్మీకాంత్ రెడ్డి , కుక్కు లింగం , మోట్కూర్ మోహన్ రెడ్డి , బిజ్వార్ నాగేష్ గౌడ్ , వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,కుర్వకులస్తులు, భక్తులు పాల్గొన్నారు.

బల్గేరలో క్రికెట్ పోటీలు



గట్టు : దిగంబరస్వామి జాతర సందర్భంగా సోమవారం మూడవరోజు సీనియర్ క్రీడా కారుల ఆహ్వానం మేరకు.. మండలంలోని బల్గేర గ్రామంలో బీపీఎల్ ప్రీమియర్ లీగ్ సీజన్ క్రికెట్ పోటీలను ఎంఆర్‌పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బల్గేర ఏసన్న హాజరై టాస్ వేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దిగంబరస్వామి జాతర సందర్భంగా గ్రామంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం హర్షణీయమన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. ఈ క్రికెట్ పోటీలకు సంభందించి గ్రౌండ్ మెంటనేన్స్ దాతగా అవకాశం దొరకడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బండారి సురేష్, ఏలీయా, ఎహెజ్జల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నర్వ : నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని రాయికోడు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దండు నర్సింలు, కందుకూరి ఆనందు,మ్యాతరి చేన్నప్ప,సిబ్బంది నరసింహులు గౌడ్, రుక్మద్దీన్ , రాములు తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం : అదనపు కలెక్టర్

నారాయణపేటటౌన్ : జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు 107 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత రబి 2023-24 సీజన్లో వరి మద్దతు ధర గ్రేడ్ ఏ రకం క్వింటాల్‌కు రూ. 2203లు, కామన్ రూ. 2183 క్వింటాల్‌గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. నారాయణపేట జిల్లాలో 1.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అంచనా వేసినట్లు తెలిపారు. రైతులు ధాన్యం సేకరణ విధానం ప్రకారం పండించిన ధాన్యంను ఏదైనా దగ్గరలోని కొనుగోలు కేంద్రంలో (పీఏసీఎస్-ప్రాథమిక వ్యవసాయ సేవ పరపతి కేంద్రము), ఐకేపీ-ఇందిరా క్రాంతి పథం, మెప్మా ఎఫ్‌పీఓ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొనవచ్చునని తెలిపారు. ఇందులో భాగంగా 107 దాన్య సేకరణ కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. వీటికి సంబంధించి గన్నీ సంచులు అన్ని అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తేమ శాతం కొలిచే యంత్రాలు, టార్పాలిన్లు, ధాన్యం శుభ్ర పరిచే యంత్రాలు,తూకం వేయు యంత్రంలు, కనీస అవసరములైన తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, నీడ కోసం షామియానా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.



ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి : ఎస్పీ



నారాయణపేటటౌన్ : ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా సోమవారం వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుంచి స్వయంగా స్వీకరించారు. మొత్తం 8 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సంబంధిత పోలీస్‌స్టేషన్ సీఐ,ఎస్ఐలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలున్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదు దారులకు సూచించారు. బాధితులు తీసుకొచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని, వాటిని తక్షణమే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్‌శాఖ నిరంతరం పనిచేస్తుందని, పోలీ సులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యా యం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధు నాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

పటిష్ట పోలీసు బందోబస్తు..

హనుమాన్ జయంతి సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 79 హనుమాన్ శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లుపేర్కొన్నారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. హనుమాన్ శోభాయాత్రకు సంబంధించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. అవసరమైన చోట ప్రధాన చౌరస్తాల్లో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని టెలీ కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ నుంచి మానిటర్ చేయడం జరుగుతుందన్నారు.సోషల్ మీడియాలో రూమర్లు పోస్ట్ చేసే వారిపై నిఘా ఉంచినట్లు పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా అనవసరమైన పోస్టులు చేసినా.. ఒకరిని కించపరిచే విధంగా సోషల్ మీడియాలో వైరల్ చేస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పరిధి లో సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా ఉంచి, ర్యాలీ జరిగే సమయంలో వీడియో రికార్డింగ్ చేయాలని పోలిసు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. హనుమాన్ శోభాయాత్ర జరిగే సమయంలో ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన స్థలంలో విధులు నిర్వర్తిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. హనుమాన్ జయంతి ర్యాలీ నిర్వహించే సమయంలో యువకులు సంయమనం పాటించి పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

ఫిర్యాదులపై వెంటనే చర్యలు చేపట్టాలి : ఎస్పీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు పై వెంటనే స్పందించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, అలాగే వచ్చిన ఫిర్యాదు పై తీసుకున్న చర్యలను బాధితులకు తెలియజేయాలని ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదు దారుల నుంచి 10 ఆర్జీలను ఎస్పీ స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్‌ల అధికారులకు ఫోన్ చేసి ఆయా ఫిర్యాదుల పై పోలీస్ అధికారులు తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదుల పై తీసుకున్న చర్యలను బాధితులకు తెలియజేయాలని ఆదే శించారు. భూ తగాదాలు, ఆస్థి తగాదాల విష యంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. ఫిర్యాదు దారులతో ఎస్పీ మాట్లాడుతూ బాదితులు నిర్భయంగా శాంతి భద్రతల కు సంబంధించిన తమ సమస్యలను పోలీస్ స్టేషన్ లలో తెలియజేయాలని, అక్కడ తీసుకున్న చర్యల పై సంతృపి చెందలేదని భావిస్తే ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ఫిర్యాదు చేస్తే వాస్తవాలను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు ఫిర్యాదుదారులకు సూచించారు. భూ వివాదాలకు సంబందించి రెండు ఫిర్యాదులు, గొడవలకు సంబందించి ఒకటి, అక్షర చిట్ ఫండ్ చీటింగ్‌కు సంబంధించి ఒకటి, ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని ఒకటి, అక్రమ ప్రైవేట్ వాహనాలను నియంత్రించాలని ఒకటి, మిగితావి నాలుగు ఫిర్యాదులు అందాయని తెలిపారు.



ఇథనాల్ పరిశ్రమలతో .. పర్యావరణానికి ముప్పు

- ఎక్లాస్ పూర్ రైతు మండలి

మరికల్ : ఇథనాల్ పరిశ్రమలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ఎక్లాస్ పూర్ రైతు మండలి పేర్కొంది. సోమవారం ధరిత్రి దినోత్సవాన్ని ఏక్లాస్‌పూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్లాస్ పూర్ రైతు మండలి సభ్యులు మాట్లాడుతూ మండలంలోని చిత్తనూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఇథనాల్ కంపెనీ దారిత్రీ దినోత్సవం జరుపుకో వడంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో వస్తున్న ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 28 ఇథనాల్ కంపెనీలు ఏర్పాటు చేయబోతున్నారన్నారు. ఈ ఇథనాల్ కంపెనీలతో గాలి, నీరు, భూమి కాలుష్యానికి గురిచేసే ఇథనాల్ పరిశ్రమలను రద్దు చేయాలని అన్నారు. పర్యావరణ కాలుష్యం పెరిగిపోవడంతో భూతాపం పెరిగి మంచు కరిగి సముద్రమట్టం పెరిగి వివిధ సముద్రతీర పట్టణాలు కొట్టుకపోయే అవకాశాలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. దీంతో హిమాలయ పర్వతాలు కరిగి లడ్డాక్, కేదారినాథ్ తదితర ప్రాంతాలలో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్యకారక పరిశ్రమలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచి పోషించడంతో భూమి మండిపోతున్నదని అన్నారు. తద్వారా భూమిపై నివసించే జీవకోటికి, మానవుల మనుగడకు ప్రమాదం పొంచిఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని అడవులను పెంచడం, కాలు ష్యాన్ని నివారించడం, కాలుష్యకారక పరిశ్ర మలను నిలుపుదల చేయడం లాంటి చర్యలు తీసుకో వాలన్నారు. ప్రజలు నిత్యజీవితంలో ప్లాస్టిక్ వాడడం తగ్గించుకొని పర్యావరణానికి హాని కలిగే పనులు చర్యలు చేపట్టరాదన్నారు. చెట్లను నరకరాదని, గు ట్టలు, సహజ వనరులను ధ్వంసం చేయరా దన్నారు. వాగుల్లో ఇసుకను తరలించరాదని పేర్కొ న్నారు. సహజ వనరుల పరిరక్షణకు ఎవరికి వారు చర్యలు తీసుకోవాలన్నారు.దీంతో జీవావరణం, పర్యావరణం కాపాడబడి జీవవైవిధ్యం కొనసా గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్లాస్‌పూర్ రైతు మండలి ప్రతినిధులు ఉచోళ్ళ రామచంద్రయ్య, మహేష్ , బీ రామ చంద్రయ్య, ఎండీ ఆలీసాబ్, పూజారి రాయప్ప , వెంకటప్ప, కుమ్మరి ఆంజనేయులు, ఎండీ ఖతాల్ తదితరులు పాల్గొన్నారు.



బాధితకుటుంబాలకు చెక్కు అందజేత



నవతెలంగాణ , జోగులాంబగద్వాల : రోడ్డు ప్రమాదాలలో మరణించిన పోలీస్ అధికారుల కుటుంబసభ్యులకు ఎస్పీ రితిరాజ్ భద్రత ఎక్స్ గ్రేషియ కింద రూ.2 లక్షల ఆర్థికసాయాన్ని అందజేశారు.ఉండవల్లి పోలీస్ స్టేషన్ లో .. విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రాజశేఖర్ 2020 సంవత్సరం డిసెంబర్ నెల లో రాజోలి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శంకర్ గౌడ్ 2021 సంవత్సరం జనవరి నెలలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బాధిత కుటుంబసభ్యులకు భద్రత ఎక్స్ గ్రేషియ కింద ఒక్కో కుటుంబానికి రూ. లక్ష చెక్‌ను ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారి కుటుంబ స్థితి గతులను, వారి పిల్లల విద్యా అభ్యసన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో మృతి చెందిన పోలీస్ కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తా మన్నారు. కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ అన్ని త్వరగా వచ్చేం దుకు కృషి చేయాలని కార్యాలయ ఏఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ.ఓ సతీష్, సూపరింటెండెంట్ నాగేందర్, కానిస్టేబుల్ రాజశేఖర్ భార్య జానకమ్మ, కానిస్టేబుల్ శంకర్‌గౌడ్, తల్లి తండ్రులు మునేశ్వరమ్మ , వెంకటన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రిపోర్టర్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

నారాయణపేటటౌన్ : విజన్ ఆంధ్ర రిపోర్టర్ పై చర్యలు తీసుకోవాలని నారాయణపేటజిల్లా దామరగిద్ద మండలం ముస్తాపేట గ్రామం నివాసి బుగ్గమ్మ భర్త రోషిలప్ప సోమవారం కలెక్టర్, డీపీఆర్ఓ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఎంపీటీసీ నిధుల నుంచి వచ్చిన పనులను జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల మరుగుదొడ్ల నిర్మాణ కోసం పనులు అధికారుల పర్యవేక్షణలో పనులు నిర్వహిస్తుండగా విజన్ ఆంధ్ర రిపోర్టర్ పనుల దగ్గరకు వచ్చి సదరు కాంట్రాక్టర్ పై యాడ్లు ఇవ్వాలని ఒత్తిడీ చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని వినతిలో పేర్కొన్నారు.

బీరలింగేశ్వర స్వామి మహోత్సవంలో ఎమ్మెల్యే

ధరూర్ : మండల కేంద్రంలోని ధరూర్ కట్ట బీరలింగేశ్వర స్వామి దేవాలయంలో తెలంగాణ, ఆంధ్ర ,కర్ణాటక రాష్ట్రంలో సంబంధించిన కురవ కులస్తులు ఆదిగొండ గోత్రం వారి బండారు మహోత్సవంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని స్వామివారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను కురువ కులస్తులు పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పురాతనమైన ఆచార సాంప్రదాయాలను గౌరవిస్తూ కురువ కులస్తులు ఆదిగొండ గోత్రం వారి బండారు మహోత్సవం ఘనంగా మూడు రోజులు వేడుకల జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో కూడా జరుపుకోవాలన్నారు. సోదరభావంతో కలిసిమెలిసి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామా భివృద్ధిలో భాగ స్వాములు కావాలని కోరారు. గద్వాల నియోజకవర్గంలో తెలం గాణ రాష్ట్రంలో సకాలంలో వర్షాలు పడి రైతులకు పాడి పరిశ్రమలు అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో గద్వాల నియోజకవర్గం అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో నిండు నూరేళ్ల జీవించాలని మనస్ఫూర్తిగా స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డీ.ఆర్ విజయ్, కే.టీ దొడ్డి మండల అధ్యక్షుడు ఉరుకుందు , బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, కురువ కులస్తులు, గ్రామపెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గురుకులలకు విద్యార్థుల ఎంపిక

మక్తల్ : మక్తల్ మండలం పంచలింగాల గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న నీలవేణి, అర్షిత విద్యార్థులు ఐదో తరగతి గురుకుల పాఠశాల ప్రవేశాలకు ఎంపికై మక్తల్‌లోని సంగం బండ గురుకుల పాఠశా లలో సీటు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీ.భీమ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కర్ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రఘువీర్ నామాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీ. భీమ్‌రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుమిత్ర, పాఠశాల ఉపాధ్యాయులు కుమార్ ,ప్రహ్లాద్, రాజు, జంగయ్య , గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.